## క్లుప్తంగా

### రెండు వార్డులకు బరిలో ఐదుగురు

సామర్లకోట: మండల పరిధిలో చంద్రంపాలెంలో 4వ వార్డుకు తలారి వెంకట సుబ్బారావు, తోట మణికంఠ, వేట్లపాలెంలో 14వ వార్డుకు కాకాడ రవిశేఖర్, బత్తిన ఏసుబాబు, బొబ్బరాడ రాజు పోటీలో ఉన్నట్లు ఎంపీడీఓ డి.శ్రీలలిత తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పవర గ్రామంలోని 5వ వార్డుకు కేవలం ఒక నామినేషన్ మాత్రమే దాఖలు కావడంత కోట లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈనెల 19న చంద్రంపాలెం, వేట్లపాలెం వార్డులకు ఎన్నిక జరుగుతుందని ఎండీఓ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని రెండు గంటల తరువాత కౌంటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.

### జోరుగా మాంసం, మద్యం విక్రయాలు

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవ వేళ పట్టణ పరిధిలో యథాతథంగా మాంసాహార విక్రయాలు జరిగాయి. రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఈ విక్రయాలు యథేచ్ఛగా సాగినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అలాగే సత్యనారాయణపురం రోడ్డులో మద్యం విక్రయాలు సైతం విరివిగా సాగాయి.

### ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకం



బహుమతులు అందుకున్న సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు హైస్కూల్ విద్యార్థులు

సామర్లకోట: మార్చి 2017 నుంచి ఏప్రిల్ 2023 వరకు 10వ తరగతిలో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు యార్లగడ్డ అక్కిరాజుపేరన భార్య యార్లగడ్డ సుబ్బలక్ష్మి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.70వేలు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, పారిశ్రామికవేత్త గ్రంధి వెంకటేశ్వరరావు, దాత యార్లగడ్డ సుబ్బలక్ష్మీ, పాఠశాల హెచ్ఎం యు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత



విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న బ్యాంకు అధికారులు

పిఠాపురం: కెనరా విద్యా జ్యోతి స్కీంలో భాగంగా గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరం, ఏపీ మల్లవరంలలో మంగళవారం స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ గోవిందరావు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బ్యాంకు బ్రాంచి ఏర్పాటు చేసినప్పటి నుంచి రెండు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపుతున్న 5 నుంచి 10వ తరగతి చదువుకుంటున్న ఎస్సీ బాలికలకు తరగతికి ఒకరికి చొప్పున రూ.5వేలు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామన్నారు. రానున్న రోజుల్లోను విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగెల మణిబాబు, గ్రామ పెద్దలు, బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### మద్యం విక్రేత అరెస్టు



మద్యం సీసాలు కలిగిన వ్యక్తిని అదుపులోనికి తీసుకున్న అధికారులు

సామర్లకోట: కాగా బలుసులపేటలో నివసిస్తున్న బట్టు నరేష్ ఇంటిపై కాకినాడ ఎస్ఈబీ సీఐ బి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో దాడి చేసి అతని వద్ద నుంచి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దాడిలో ఎస్సై ఇ.ప్రసాద్ పాల్గొన్నారు.

### బ్రాందీ సీసాలతో ఇద్దరి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) పరిధిలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో అక్రమంగా మద్యం సీసాలు ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 16 బ్రాందీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఈబీ సీఐ పి.అశోక్ కథనం మేరకు కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో గస్తీ నిర్వహించగా సుంకర కృష్ణను అదుపులోకి తీసుకుని, అతని నుంచి 10 బ్రాందీ సీసాలను, ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో ధర్మంపాడి వీరబ్రహ్మంను అరెస్టు చేసి, అతని నుంచి ఆరు బ్రాందీ సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. కేసు నమోదు చేసి సీఐ తెలిపారు.



పతాకావిష్కరణ చేస్తున్న పెద్దాపురం డీఎస్పీ లతా కుమారి



ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న ఆర్డీఓ జేఎస్ రామారావు



పతాకావిష్కరణ చేస్తున్న పెద్దాపురం జెడ్పీటీసీ, ఎంపీపీ



సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ వేణుగోపాల్, సిబ్బంది..




శ్రీ ప్రకాష్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

# గగన వీధిలో గర్వంగా జాతీయ పతాకం

- పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
- హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇంటింటా, కార్యాలయాల్లో ఎగిరిన జెండాలు



పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ కనీవినీ ఎరుగని రీతిలో త్రివర్ణపతాకాలు రెపరెపలాడాయి.

స్థానిక ఎమ్మెల్యే పెండెం దొరబాబు పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ స్కూలు, చిన్నమాంబ పార్కు, గొల్లప్రోలు హైస్కూలు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అందరు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని వన సంరక్షణకు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాలల్లో ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం, కబాడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి అనేక క్రీడలను నిర్వహించి విజేతలకు ఉత్సవాల్లో అతిథిల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారికంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. పిఠాపురం, గొల్లప్రోలులో బీజేపీ నాయకులు పసుపులేటి సత్యనారాయణ, చిట్టా మధు తదితరుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిఠాపురం, గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు కన్నాబత్తుల కామేశ్వరరావు, అరిగెల అచ్చియ్యమ్మ, గొల్లప్రోలు, పిఠాపురంలలో జెడ్పీటీసీలు వులవకాయల నాగ లోవరాజు, బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీలలో ఛైర్ పర్సన్లు గండేపల్లి సూర్యావతి, గండ్రేటి మంగతాయారు పిఠాపురం సర్కిల్, పిఠాపురం, పట్టణ, రూరల్, గొల్లప్రోలు, పోలీసు కార్యాలయాల్లో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, జగన్మోహన్‌రావు, వినయ్‌ప్రతాప్‌లు జాతీయ పతాకాలను ఎగుర వేసారు. నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల వద్ద మహిళా సంఘాల ప్రతినిధులు, ఆస్పత్రులు, పశు వైద్య శాలల వద్ద ఆయా వైద్యులు, సీపీఎం, సీపీఐ, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు తమతమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. పిఠాపురం కోర్టుల సముదాయంలో 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి, జూనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పెద్దాపురం: నియోజకవర్గంలో ప్రతి ఇంటా, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలపైనా, స్వచ్ఛంద, వ్యాపార సంస్థలపైనా త్రివర్ణ పతాకం దేశ ప్రతిష్టను చాటుతూ గర్వంగా ఎగిరింది. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ జేఎస్ రామారావు, డీఎస్పి కార్యాలయంలో డీఎస్పీ లతాకుమారి, డీఎల్‌పీఓ కార్యాలయంలో డీఎల్‌పీఓ బాలామణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెలుగుల సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెంకే సత్యవతి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీడీఓ అశోక్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే చిన రాజప్ప పతాకావిష్కరణ చేశారు. వ్యవసాయ శాఖలో ఏడీఏ దైవకుమార్, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ ఆర్.సురేష్., తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జితేంద్ర, మున్సిపల్ కార్యాలయంలో వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్‌తో కలిసి మున్సిపల్ ఛైర్మన్ బొడ్డు తులసీ మంగతాయారు, గృహ నిర్మాణశాఖలో ఈఈ రాజు, జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి పతాకావిష్కరణలు చేశారు.

**ప్రైవేటు సంస్థల్లో..**

మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాయవరపు సత్య ఆధ్వర్యంలో దివిలి చంటిపిల్లల వైద్యులు యిందన జయకృష్ణ పతాకావిష్కరణ చేశారు. పెద్దాపురం మండల ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్‌లో అధ్యక్షులు నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు టి.మోజెస్ అభిషేక్, జార్జి శ్రీమంతుల, టి.బ్లెస్సింగ్ స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంచారు.

శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు. సీపీఎం ఆధ్వర్యంలో వరహాలయ్యపేట భగత్‌సింగ్ విగ్రహం, అల్లూరి సీతారామరాజు విగ్రహాల వద్ద రొంగల తాతారావు నాగూర్ పతాకాలను ఆవిష్కరించారు. ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఛైర్మన్ నల్లమిల్లి శృతి

## నేతల త్యాగ చరితలు తెలుసుకోవాలి

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు జాతీయ జెండాను ఎగుర వేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసి చూపిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన నేతల జీవిత చరిత్రలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దవులూరి అన్నారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్థానిక గాంధీచౌక్, సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైద్యులు అమల, రమేష్, సంతోష్‌లక్ష్మి, ప్రవీణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ ఛైర్మన్లు ఉజా జాన్‌మోజెస్, గోకిన సునేత్రాదేవి, మున్సిపల్ కోప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు, కమిషనర్ జె రామారావు, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో.....**

స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి జెండా ఎగురవేయగా, ఎఎస్సై సత్యనారాయణ జణగణమన గీతం పాడారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ, ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్, ఎంపీడీఓ కార్యాలయం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ఆవిష్కరించారు. ఎంపీడీఓ డి.శ్రీలలిత, ఈఓ పీఆర్డీ కర్రి సత్య హరికృష్ణారెడ్డి, ఎంఈఓలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో మేనేజర్ ఎం.రమేష్, ఏడీఈఎన్ బి.శివప్రసాద్, ఆర్పీఎఫ్ ఎస్సై ఎన్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రార్ లక్ష్మీ, అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద సీడీపీఓ ఉష, రూరల్ ప్రాజెక్టు వద్ద సీడీపీఓ పద్మావతి జెండాలను ఎగురవేశారు. రైల్వే ఆర్పీఎఫ్ కార్యాలయం వద్ద ఎస్సై ఎన్.రామకృష్ణ, జీఆర్పీ స్టేషన్ వద్ద ఎస్సై బి.లోవరాజు, పోలీసు స్టేషన్‌లో సీఐ కె.దుర్గాప్రసాద్, మోటారు సైకిల్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు ఎండీ అనిఫ్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు.



సామర్లకోట తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన తహసీల్దార్



సామర్లకోట వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన దొరబాబు



సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ తదితరులు



సామర్లకోట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో..



జెండా ఎగరేస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాయి ప్రసాద్

# జాతీయ జెండా.. మనసు నిండా..

- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జాతిపిత మహాత్మా గాంధీజీకి నివాళులు
- ఎమ్మెల్యే పెండెం దొరబాబు



మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి వందనం

కొత్తపల్లి: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారే సుధ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలని దొరబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్సై రామలింగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు, స్థానికులకు స్వీట్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు. వాకతిప్పలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రావు సర్పంచ్‌లు పాలాని దొరబాబు, కర్రి చిన్నారావు, ఎంపీటీసీ రాయుడ విష్ణు, మాస్టర్ వీవర్స్ లొల్ల వీరవెంకట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామగ్రామాన ఉప్పొంగిన దేశభక్తి**

కొత్తపల్లి: గ్రామాల్లో దేశభక్తి ఉప్పొంగిందని, జాతీయ జెండా ఎగురవేసి అందరూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారని స్థానక ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండంలోని వాకతిప్ప, కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనాన్ని సమర్పించారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య యోధుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ కారే సుధ, వైస్ ఎంపీపీలు మాది రెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, వెఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గింజల శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



వాకతిప్పలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి వందనం చేస్తున్న నాయకులు



కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమెల్యే దొరబాబు

# ఉత్తమ సేవలకు పురస్కారం



మంత్రి సీదిరి అప్పలరాజు, కలెక్టర్ కృతికా శుక్లా నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ తులసీకుమారి



అవార్డు అందుకుంటున్న వెంకటరావు



అవార్డు అందుకుంటున్న మహిళా పోలీసు దద్ది దేవి



ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సంధ్య



ఉత్తమ పురస్కారం అందుకున్న గంగిరెడ్డి బలరాం



ఎస్సై రత్నం



అవార్డు అందుకుంటున్న ఏఓ సంజయ్



ఉపాధ్యాయుడు సత్యనారాయణ



తహసీల్దార్ జితేంద్ర



మున్సిపల్ ఏఈ ప్రసాద్



ఎస్ఓ మీనాక్షి

సామర్లకోట/పెద్దాపురం/పిఠాపురం/కొత్తపల్లి: ఇన్‌చార్జి మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా కాకినాడ పెరేడ్ మైదానంలో సామర్లకోట క్రైమ్ పోలీసు స్టేషన్ హెచ్‌సీ గంగిరెడ్డి బలరాం, ట్రాఫిక్ ఏఎస్సై రత్నంకు జిల్లా ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. కేరీర్ గైడ్‌పై జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన పవర జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు జీవీవీ సత్యనారాయణ, పెద్దాపురం మండలానికి సంబంధించి వ్యవసాయ శాఖాధికారి కె.సంజయ్‌కుమార్, తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, మున్సిపల్ ఏఈ టీకే జీవన్ ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ సబార్డినేట్ కె.మీనాక్షి ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

**పిఠాపురం నియోజకవర్గ అధికారులు..**

గొల్లప్రోలు మండలం చేబ్రోలు హైస్కూలు ఉపాధ్యాయుడు కొప్పిశెట్టి వెంకటరావు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో ఉత్తమ సర్వీసు అవార్డును జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ఎన్‌సీఎస్‌సీ అకాడమిక్ కోఆర్డినేటర్‌గా అందించిన ఉత్తమ సేవలకు ఆయనకు ఈఅవార్డును జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా బహుకరించారు. ఉత్తమ మహిళా పోలీసుగా గొల్లప్రోలుకు చెందిన దొడ్డి దేవికి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అవార్డును అందజేశారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకు గాను చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కె.తులసీకుమారి మంత్రి అవార్డును అందజేశారు.

**కొత్తపల్లి అధికారులు..**

కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, ఎంపీ వంగా గీత చేతుల మీదుగా మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సంధ్య ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సంధ్యను ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

## డీఆర్ఎఫ్ క్రికెట్ టోర్నీ విజేత యల్లయ్యపేట

తుని: యువతలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించడం స్ఫూర్తి దాయకమని మంత్రి తనయుడు దాడిశెట్టి శంకర్ మల్లిక్ అన్నారు. మంగళవారం పంద్రా ఆగస్టును పరష్కరించుకొని తుని నియోజకవర్గ స్థాయి డీఆర్ఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ నిర్వహించారు. దివంగత మహానేత వైఎస్‌రాజశేఖరరెడ్డి జయంతిని పురష్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా వర్షాలు ఇతర కారణాల వలన జాప్యం జరిగింది. మంగళవారం తొండంగి మండలం యల్లయ్యపేట, తుని టౌన్ మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా జరిగింది. తొలిత బ్యాటింగ్ చేసిన యల్లయ్యపేట జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. తుని టౌన్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. యల్లయ్యపేట జట్టు 4 పరుగుల తేడాతో విజయం సాధించి డీఆర్ఎఫ్ కప్‌ను గెలుచుకుంది. విజేతలకు మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్ విజేతకు రూ.లక్ష నగదు ట్రోఫీ, రన్నర్స్‌కు రూ.50 వేలు నగదు, ట్రోఫీని అందజేశారు.